క్లుప్తంగా

'హర్షవర్ధన్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి'

నల్లగొండ టూటౌన్ : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని హాకీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం, ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొమ్మపాల గిరిబాబు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసి పండిట్, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేయించడానికి హర్షవర్ధన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్ : నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామంలో తమకు కేటాయించిన నాలుగు గుంటల స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ వడ్డెర కులస్తులు బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమిస్తున్నాడని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో ఓర్సు యాదయ్య, రూపని లింగస్వామి, రూపని పెద వెంకయ్య, రవి, చిన్న వెంకన్న, కొడదల మల్లయ్య, లింగస్వామి, శ్రీను తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు..

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్, గోపిచంద్, వినయ్‌రామ్, సాయికిరణ్ ఉన్నారు.

విద్యార్థులకు షూ అందజేత



షూ అందుకున్న విద్యార్థులు

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదువుతున్న 60 మంది ఆరో తరగతి విద్యార్థులకు విద్యుత్ శాఖలో భువనగిరి డీఈఈగా విధులు నిర్వర్తిస్తున్న వల్లాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు బుధవారం షూ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, స్నేహక్లబ్ అధ్యక్షురాలు సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: సీపీఎం చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలోని వెంకటాపురంకు చెందిన అవిశెట్టి శంకరయ్య పార్టీ మండల కార్యదర్శిగా , గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కత్తుల లింగస్వామి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మరికొందరు మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మండల కమిటీ ఆహ్వానితులుగా పామనగుళ్ల అచ్చాలు, శ్యాం సుందర్ ఎన్నికయ్యారు.

రాష్ట్ర కార్యదర్శిగా నరేందర్‌గౌడ్



నియామక పత్రం అందిస్తున్న ప్రసాద్

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన గంగాపురం నరేందర్‌గౌడ్ కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.ఎల్.ఎన్.ప్రసాద్ బుధవారం నరేందర్‌గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీసు మల్లేష్‌గౌడ్, పబ్బు లింగయ్యగౌడ్, గంగాపురం భాస్కర్‌గౌడ్, పల్లె వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు ఎస్ఐగా రవి

మునుగోడు: మునుగోడు మండల ఎస్ఐగా ఇరుగు రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మునుగోడు ఎస్ఐగా పనిచేసిన చందా వెంకటేశ్వర్లు వీఆర్‌కు, వీఆర్‌లో ఉన్న రవిని మునుగోడు ఎస్ఐగా బదిలీచేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

నల్లగొండ రూరల్ : అంతర్ యూనివర్సిటీల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు బుధవారం ఎంజీయూలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3 వరకు గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న పోటీలకు ఎంజీయూ నుంచి క్రీడాకారులు వివిధ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు క్రీడా డైరెక్టర్లు హరీష్, మురళి తెలిపారు.

అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

• మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్, మిర్యాలగూడ, సాగర్ ఎమ్మెల్యేలు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నల్లగొండ మున్సిపాలిటీ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలం చూడాలని, పట్టణం చుట్టూ మినీ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని అన్ని రోడ్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజు ప్రతిఒక్కరికి వంద లీటర్ల తాగు నీటిని అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. నల్లగొండ పట్టణంలో తాగు నీటి ట్యాంకులు పాతవి 16 ఉన్నాయని, మరో 10 కొత్త ట్యాంకులు నిర్మిస్తామన్నారు. త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ సమావేశం నాటికి అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా హాలియా మున్సిపాలిటీకి సంబంధించి సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డితో చర్చించి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం , ఇతర మౌలిక సదుపాయాల కోసం డీపీఆర్ తయారు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో కొత్త బ్లాక్ నిర్మించేందుకు రూ.30 కోట్లు మంజూరయ్యాయని, త్వరగా టెండర్లు పిలిచి ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న డైట్ కళాశాల ప్రహరీ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉద్యోగాల నోటిఫికేషన్లు

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా ఎంపికైన నల్లగొండకు చెందిన అష్రఫ్ అహ్మద్‌ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంజనీర్ జునైద్ హష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ముజీబుద్దీన్, బషీరుద్దీన్, ఇంతియాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): గ్రంథాలయ వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను బుధవారం నల్లగొండలోని తన కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సెక్రటరీ బి.బాలమ్మ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఈ వారోత్సవాల్లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, కళాశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 17వ తేదీన కవి సమ్మేళనం, 19న మహిళా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20వ తేదీన ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోనారెడ్డి, వెంకట్రామిరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



చిట్యాల: సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న పల్లా వెంకట్‌రెడ్డి

చిట్యాల: సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలో నిర్వహించనున్న పార్టీ శత వార్షికోత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, గీతపనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్, గుండ్రాంపల్లి గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి భవనంలో బుధవారం జరిగిన సీపీఎం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ స్కీమ్‌లు అంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక దాటవేసే ధోరణిలో ఉందన్నారు. ఇందిర, కొప్పుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో తుమ్మల వీరారెడ్డి, కందాల ప్రమీల, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఆకుల భాస్కర్, సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ, నాగమణి, గింజల లక్ష్మి, అక్కెనపల్లి సైదులు, పుట్ట ముత్తిరాములు, లక్ష్మీనర్సు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి



నకిరేకల్ : మాట్లాడుతున్న కొత్త వెంకన్న

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ కోరారు. నకిరేకల్‌లో బుధవారం నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 18 నుంచి 23 వరకు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండారు రాములు, వంటెపాక అంబేద్కర్, వంటెపాక వెంకన్న, దశరథ, నల్గొండ లింగయ్య, అనంతరాములు, టేకుల కృష్ణారెడ్డి, ఎడ్ల లక్ష్మయ్య, బుడిగె వెంకన్న, పాల్గొన్నారు.

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇంద్రకంటి నాగేష్, నందికొండ యాదగిరి, జిల్లా వెంకటేశం, బి వసంత, దండు హరీష్, పిచ్చమ్మ, నాగారాజు, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీజేపీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి



గట్టుప్పల్‌లో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

నకిరేకల్ : బీజేపీ సంస్థాగత కమిటీలను పూర్తిచేయాలని బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగలియ్య అన్నారు. నకిరేకల్‌లో బుధవారం జరిగిన బీజేపీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 15తో ముగుస్తుందన్నారు. పార్టీ బూత్ కమిటీలను ఈ నెల 15,16,17 తేదీల్లో పూర్తి చేయాలన్నారు. గోలి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, బడిగె సైదులు, గర్రె మురళీమోహన్, చౌగోని నాగయ్య, శివ, రాచకొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలి

చండూరు(గట్టుప్పల్) : పోలింగ్ బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలని బీజేపీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ ఎన్నికలు పూర్తయిన అనంతరం మండల కమిటీ ఎన్నికల నిర్వహణ ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించి ప్రజల విశ్వాసాన్ని పొందాలి

• మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తారక జ్యుయలర్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : నాణ్యత, నమ్మకమైన వస్తువులు విక్రయించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాశం బజార్‌లో తారక జ్యుయలర్స్‌ను ఆయన పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 57 సంవత్సరాలుగా కొల్లోజు సత్యనారాయణ ఆధ్వర్యంలో నడుస్తున్న తారక జ్యుయలర్స్‌లో నాణ్యమైన బంగారు ఆభరణాలను విక్రయిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. కొల్లోజు శ్రీనివాస్, కొల్లోజు శేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడం కోసం షోరూమ్‌ను ఆధునీకరించామన్నారు. అద్భుతమైన ఆఫర్లతో తగ్గింపు ధరలతో వివిధ రకాల ఆభరణాలను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ నసీమ్, కోమటిరెడ్డి పృథ్వీధర్‌రెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, గొట్టిముక్కల చంద్రశేఖర్, రాజకొండ గిరి, కూరెళ్ళ మదనాచారి, కంచనపల్లి షణ్ముఖాచారి, డి.శేఖర్ పాల్గొన్నారు.

నేడు సహకార వారోత్సవాలు

కేతేపల్లి: సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం కేతేపల్లిలోని సింగిల్‌విండో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై వారోత్సవాలను ప్రారంభిస్తారని అన్నారు. సమావేశానికి పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

టాలెంట్ టెస్ట్‌లో నేరడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ప్రతిభ



అభినయశ్రీ

చిట్యాల: మండలంలోని నేరడ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని పాలకూరి అభినయశ్రీ ఇటీవల సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రాల్లోని విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల హెచ్ఎం జి.రామ్మోహన్, గణిత ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన అభినయశ్రీకి పదో తరగతి అనంతరం రెండేళ్లపాటు కార్పొరేట్ స్థాయి కాలేజీలో ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఉచితంగా విద్యను అందిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

శాలిగౌరారం: బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న సాంస్కృతిక, నాట్య, కళారూప ప్రదర్శనలు బుధవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు జాతీయ గీతాలకు, సాంఘిక దురాచారాలకు సంబంధించిన గేయాలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వర్ పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కుటుంబ సర్వే పకడ్బందీగా చేయండి



నార్కట్‌పల్లి : సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

నాంపల్లి : కుటుంబ సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా చేయాలని డీఈఓ భిక్షపతి సూచించారు. బుధవారం నాంపల్లి మండలంలోని తిరుమలగిరి, నాంపల్లి, పెద్దాపురం గ్రామాల్లో సర్వే చేసే విధానాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అనంతరం పెద్దాపురం గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్‌లకు పూర్తి అవగాహన కల్పించి సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేయాలని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి సూచించారు. బుధవారం నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంఈఓ నర్సింహ, ఏఎస్ఓ మల్లికార్జున్, ఆర్ఐ తరుణ్, ఎంపీఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఇప్పటివరకు దాదాపు 17 వేల కుటుంబాల వివరాలు సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఇంటింటికి వెళ్లినప్పుడు కుటుంబ యజమాని, ఇతర సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఒక్కో ఇంటికి మూడు, నాలుగుమార్లు వెళ్లాల్సి వస్తోందని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. కొందరు అందుబాటులో ఉన్నా కూడా వివరాలు చెప్పడానికి విముఖత చూపుతున్నారు.

పత్తి కొనుగోలు చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

తిప్పర్తి : పత్తి కొనుగోలు చేయాలంటూ తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెం పత్తి మిల్లు వద్ద బుధవారం రైతులు ఆందోళన, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతు రామలింగాలగూడెం మిల్లులో తేమ శాతం 12 వస్తేనే పత్తిని కొనుగోలు చేస్తున్నారని, అంతకు ఒక్క పాయింట్ ఎక్కువ వచ్చినా కొనుగోలు చేయడం లేదన్నారు. ఇతర మండలాల నుంచి పత్తిని విక్రయించడానికి ఇక్కడికి వచ్చి పడిగాపులు కాసి తిరిగి వెళ్లాలంటే రైతులు ఇబ్బందికరంగా ఉందన్నారు. జిల్లాలో ఇతర మిల్లుల్లాగా ఇక్కడ కూడా తేమశాతం ఎక్కువగా ఉన్న వాటిని కటింగ్ పెట్టుకుని దిగుమతి చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన ఆంజనేయులు, చిన్న వెంకన్న, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

నల్లగొండ టౌన్: చర్లపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ మందడి ఎల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం సీనియర్ నాయకుడు నంద్యాల నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడలో ఎల్లారెడ్డి మృతదేహంపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగిల్ విండో చైర్మన్‌గా ఎల్లారెడ్డి పేదలు, రైతాంగం కోసం విశేషంగా కృషి చేశారన్నారు. సయ్యద్ హాశం, ఎండీ. సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి,నారాయణరెడ్డి, శంకరయ్య, భీమార్జున్‌రెడ్డి, దండెంపల్లి సత్తయ్య, సైదులు, మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, యాదయ్య, వేణు, లింగస్వామి, గౌరీ దేవి, మాజీ ఎంపీపీ బొజ్జ మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ తులసీ కల్యాణం



ప్రత్యేక అలంకరణలో ధాత్రి నారాయణ సమేత తులసీ అమ్మవారు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం శ్రీ ధాత్రి నారాయణ సమేత తులసీ అమ్మవారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ఈఓ కళాశిక కుశలయ్య, అర్చకులు పోతుపాటి శివప్రసాద్‌శర్మ, గంగాపురం హరీష్‌శర్మ, నంగిపురం హనుమంతాచార్యులు, ఆలయ సిబ్బంది జి.శేఖర్, గోదాదేవి, సీహెచ్.శ్రీను పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం

నకిరేకల్ : పట్టణంలోని శ్రీ ఐశ్వర సాయి మందిరంలో చిల్కు .ద్వాదశి పర్వదినం సందర్భంగా లక్ష దీపోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై లక్ష ఒత్తుల దీపాలను వెలిగించారు. ఈసందర్భంగా శ్రీ హరహరుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు ఉప్పల వెంకటరమణ, తోనుపునూరి రాంబాబు, బండారు వేణుగోపాల్, జోగ్రిగల శ్రీనివాస్, వలిశెట్టి స్వప్న, పిల్లమర్రి సునిత, తులసి, కోట రామచొక్కం తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న గాజుల సుకన్య

విద్యార్థినికి అభినందనలు



ఎంపికైన క్రీడాకారిణిని అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

నల్లగొండ రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని పగిడిమర్రి స్వాతి బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, అధ్యాపకులు బుధవారం కళాశాలలో అభినందించారు. మంగళవారం వరంగల్‌లో జరిగిన అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాలయ్య, రాజారాం, శ్రీనివాస్, ఉపేందర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

'ట్రామాకేర్' చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి

• కలెక్టర్ ఇలా త్రిపాఠి



కట్టంగూర్ : పామనగుండ్లలో ట్రామాకేర్ సెంటర్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కట్టంగూర్, చిట్యాల: కట్టంగూర్ మండలం పామనగుండ్ల గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ట్రామాకేర్ సెంటర్ కోసం గుర్తించిన స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కట్టంగూర్ తహసీల్దార్ గుగులోతు ప్రసాద్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ట్రామా కేర్ సెంటర్‌కు కేటాయించిన ఎకరం స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. జాతీయ రహదారి వెంట పామనగుండ్లలో ట్రామా కేర్‌సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సెంటర్ ఏర్పాటు విషయమై జాతీయ రహదారుల సంస్థతో సంప్రదించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చలపతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జయసుధ ఉన్నారు. అనంతరం కలెక్టర్ .. ట్రామ కేర్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి చిట్యాల మండలం పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల పరి ధిలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ట్రామకేర్ సెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతను చి ట్యాల తహసీల్దార్ కృష్ణనాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.

నేడు సామాజిక తనిఖీ

మర్రిగూడ : మండల వ్యాప్తంగా గత సంవత్సరం జూలై ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు రూ.6కోట్ల వ్యయంతో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనులపై గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఓపెన్ ఫోరం(సామాజిక తనిఖీ) నిర్వహించనున్నట్లు ఎస్ఆర్‌పీ వెంకన్న బుధవారం తెలిపారు. పది రోజుల నుంచి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పలు పనులను పరిశీలించినట్లు వెల్లడించారు. ఉపాధి హామీలో పథకంలో మర్రిగూడ మండలంలో కూలీలకు, రైతులకు 600కు పైగా పనులను కల్పించినట్లు తెలిపారు. గురువారం నిర్వహించే ఓపెన్ ఫోరంలో ఉపాధి కూలీలతోపాటు లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు. బుధవారం అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించామని, తమ దృష్టికి వచ్చిన లోపాలను ఓపెన్ ఫోరంలో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.



అంజన్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

బాధిత కుటుంబానికి పరామర్శ

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన నాటు వైద్య నిపుణుడు పానుగోటి అంజన్‌రావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం అంజన్‌రావు నివాసానికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మర్రిగూడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.